# హోమ్





పొత్తూరి విజయలక్ష్మి

ఒక ప్రజాస్వామ్య దేశం  ఏలిన వారికి హఠాత్తుగా ఒక నేరస్థుడు కావలసి వచ్చాడు. రాజుగారు తలచుకుంటే  బ్బులకు కొదవా?

ప్రజా సంరక్షకులు వెంటనే ఒ  లుదేరారు. ఒక మారుమూల గ్రామంలో  క బక్క చిక్కిన మనిషి మీదపడింది వా  కృపాకటాక్షం. వెంటనే అరదండాలు వేశా

తెల్లబోయాడు ఆ బడుగు రైతు. ఎందుకు బాబూ? నేనేం చేశాను?" అనడిగా  దీనంగా.

"ఏం మాట్లాడాలన్నా ఏలినవారి  మక్షంలో స్టేషన్‌లో మాట్లాడు. ఏంచెప్పుకోవా  న్న వారితోనే చెప్పుకో" అన్నారు అరదం  లు వేసిన వారు.

తన భర్తను బంధించారని తెలి  న వెంటనే గుండెలు బాదుకుని ఏడుస్తూ పరు  పరుగున వచ్చింది. అతనిభార్య బంధించిన  ళ్ళకాళ్ళ

మీద పడిపోయింది. వదిలిపెట్టమని గ దున ఏడ్చింది.

"నువ్వేం చెప్పుకోవాలన్నా అక్కడికి ఏలినవారికి చెప్పుకో" అరిగిపోయిన ర్థులా సమాధానం చెప్పారు వాళ్ళు.

అభం శుభం ఎరుగని ఆ అమాయ కటకటాలవెనక బందీ అయ్యాడు. "నా ఏమిటి మొర్రో" అని మొత్తుకున్నాడు.

"ఏంచెప్పాలన్నా కోర్టులో చెప్పుకో" అ స్టేషన్‌వాళ్ళు.

అతని ఇల్లాలు ఏడ్పు రాగాలుపెట్టి వాడా ఏకం చేసేసింది. అవిడ గోడువిని

గిపోయిన ఒక పెద్దమనిషి బంధువు పలుకుబడి వున్నవాడు. ఆ దూరపు బం కి ఒక నాయకుడు అన్మదీయుడు.

ఏడ్పు మొత్తుకుంటున్న ఆ ఇల్లాల్ని నాయకుడి దగ్గిరికి తీసుకు వెళ్ళారు ఎ తేనేం.

ఆయన కాళ్ళమీద పడిపోయింది ఇల్లాలు. కాళ్ళువెనక్కి లాక్కున్నారు నా లు. "నేను మీ సేవకుడిని. మీరు వేసిన ఓ ఈ పదవికి చేరుకున్న వాడిని. మీ సేవ కర్తవ్యం. కాబట్టి నా కాళ్లు పట్టుకోవ అన్నారు.

మరోసారి ఆయన కాళ్ళు పట్టుకుం ఇల్లాలు. ఈ సారిఅయన వూరుకున్నారు. వతికి జరిగిన అన్యాయం చెప్పుకుని ఏడి అవిడ.

చెప్పద్దూ ఆయనికి దుఃఖంవచ్చింది. తడి రుమాలుతో తుడుచుకున్నారు. ఆ నే తన పాలనలో అంత అన్యాయం జరి దుకు కోపంవచ్చింది వారికి.

అసలునిజంచెప్పాలంటేదేశంలో అన్యా జరగటంలేదు. ధర్మదేవత నాలుగు పా నడుస్తోంది.

కూతురు హాస్పిటల్లో వుంటే వైద్యం కక్కుర్తిపడి వంద రూపాయలు లంచం కున్న చిరుద్యోగిని లాఘవంతో పట్టుకుని శిక్ష విధించి లంచగొండి తనాన్ని ...్మా లించే దేశంలో

ప్రేమించానని, మోసం చేసినవాడు పారి పోతే మరేదారీ లేక రూపాయికీ, రెండ్రు ...పా యిలకీ ఒళ్ళమ్ముకునే అడవాళ్లను లా...తో బెదిరించి అరెస్టుచేసి కోర్టువారి ముం...ంచి వ్యభిచారాన్ని రూపుమాపే దేశంలో ఇలాటి ఘోరం జరగడమా హరీ హరీ!

"నీకేం భయం లేదమ్మా. నేనున్నాగా! నీ భర్తని జైల్లోపెట్టారు అంతేకదా! ఈ మాత్రం దానికి కొంపేం మునిగిపోలేదు. నేనువెంటనే కనుక్కుంటాను" అన్నారు.

మరోసారి ఆయనకాళ్ళకి దణ్ణంపెట్టింది ఆ ఇల్లాలు. "నాఇంట్లో దీపం పెట్టుకుని నీ పేరే తల్చుకుంటాం మారాజా!" అంటూ ఆనంద భాష్పాలు రాల్చింది. వంగి వంగి నమస్కారా లు చేస్తూ వెళ్ళిపోయింది.

ఆవిడతో వెంటనే కనుక్కుంటానన్నారు. నాయకులు. నిజమే కానీ ఆయనేం గోళ్ళుగిల్లు కుంటూ కూర్చున్నారా?

అలా కూర్చుడానికి ఆయనేం సామాన్యుడా? ఎంతోమంది ప్రజలను కంటికి రెప్పలా కాపా డుకుంటూ వారి కష్టసుఖాలు కనిపెట్టి వుండా ల్సిన బాధ్యత ఆయనమీద వుంది.

తెల్లవారిలేస్తే లక్షాతొంభై పనులు. ఎంతో మంది సమస్యలను పరిష్కరించాలి.

ప్రారంభోత్సవం చేసిన ఆర్నెల్లలోనే కూలి పోయిన వంతెన విషయంలో అదలాకూలిపో డానికి కారణం సిమెంటులో కలిపిన బూడిద కాదు, కాలంఖర్మం కలిసిరాక అలా అనర్థం జరిగి పోయిందని వాదించే కంట్రాక్టరు విషయం చూసుకోవాలా? నాలుగు రోడ్లకూడ లిలో సినిమా హాళ్ళు కడితే ట్రాఫిక్ నానా ఖంగాళీగా తయారౌతుంది మొర్రోయని మొత్తు కునే వాళ్ళనోళ్ళు మూయించి పాపం ఆ హాలు కట్టుకునేవాళ్ళకి లైసెన్సువిప్పించాలా?

అయినవాళ్ళకు ఉద్యోగాలిప్పించడం, కాని వాళ్ళ ఉద్యోగాలు పీకించడం, సీట్లు ఇప్పిం చటం, ట్రాన్సర్లు రప్పించటం, పర్మిట్లు ఇప్పిం చటం చెప్పుకుంటూ పోతే చేంతాడంత లిస్టు తయారవుతుంది.

ఈ హడావిడిలో పడి ఆయన ఆ ఇల్లాలి విషయం మర్చిపోయారు. అరెస్టుచేసిన ఆ అర్భ కుడిని కోర్టులో నిలబెట్టారు.

న్యాయం అనేది భలే తమాషాగా వుంటుంది. మనకు జరిగేది న్యాయమా అన్యాయమా అనే విషయం వాదించే ప్లీడరుమీద అధారపడి వుంటుంది.

బోనులో నిలబెట్టిన అర్భకుడి మీద నేరం మోపారు. అసలా కోర్టుభాష ఏమిటో వాళ్ళు చెప్పేది ఏమిటో అతనికోపట్టాన అంతుబట్ట లేదు.

భర్తని కోర్టుకి తీసికెళ్తున్నారని తెలియ గానే ఏడుస్తూ మళ్ళీనాయకుడి దగ్గరకు వెళ్ళింది ఆ ఇల్లాలు. నాలుగురోజులు తిరగ్గా తిరగ్గా వారి దర్శనం దొరికింది.

నెత్తిబాదుకుని ఏడ్చింది. "నామొగుడిని విడి పించండి బాబూ! వాడేం పాపం ఎరగడు" అంది దీనంగా.

అంతా విని ఆయన గుండె చెరువైపోయిం ది. "ఏమీ ఫర్వాలేదమ్మా నీ మొగుడు ఏం చెయ్యలేదంటున్నావుగా. కోర్టులో కేసుకొట్టేస్తా ర్లే. కేసు జరగనీ. ఆపైన అవసరం అయితే నేను చూసుకుంటాగా!" అన్నారు. ధైర్యంచెప్తూ.

ఏడుస్తూనే వెళ్ళిపోయింది ఆ ఇల్లాలు.

కోర్టులో కేసు నడిచింది. మంచిబలంగా ప్లానువేసుకుని పటిష్ఠంగా కేసు తయారుచేసి మరీ దిగారు అవతలివాళ్ళు. ఆ ప్లీడరు ముందు ఈ ప్లీడరు ఏనుగు ముందు ఎలకలా వున్నాడు.

ఎక్కువ శ్రమపడకుండా కేసు తేలిపో యింది. అపరాధిగా ఆరోపించబడిన ఆ అభా గ్యుడికి ఉరిశిక్షవేశారు.

ఆ వార్త వినగానే పొర్లి పొర్లి ఏడ్చింది. ఆ అభాగ్యుడి భార్య వెంటనే పరుగున ఆ నాయ కుడి దగ్గరికి వెళ్ళింది. వారు ఊళ్ళోలేరు.

వారంరోజులాగి వస్తారని చెప్పారు.

ఆ వారంరోజులూ అక్కడే పడిగాపులు పడింది ఆ ఇల్లాలు. చివరికెలాగైతేనేం వారి దర్శనం లభించింది.

జరిగిందంతా చెప్పి భోరున ఏడ్చింది ఆవిడ.

కించిత్ చిరాకేసినా ప్రజాసేవకులు కాబట్టి అణచుకున్నారు.

"ఏమీ కంగారుపడకమ్మా నేనున్నాగా. మీ సేవే నాకర్తవ్యం. ఉరిశిక్ష వేశారన్నావుకదూ. ఉరితియ్యనీ. ఆపైవిషయం నేను చూసుకుం టాను" అని హామీ ఇచ్చి వెళ్ళిపోయారు.